




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

గురువారం 24 జులై 2024 8 పేజీలు




# ఒక్క వరి కంకికి 1000 గింజలు

ఎకరానికి 10 టన్నుల దిగుబడి

- ఇక్రిశాట్ మరో ముందడుగు
- కొత్త వరి వంగడం వచ్చేస్తోంది.! -
- అధిక దిగుబడి ఇచ్చే వరి వంగడాల సృష్టికి పరిశోధనలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** అధిక దిగుబడినిచ్చే వరి వంగడం అభివృద్ధి దిశగా పరిశోధనలు సాగుతున్నాయి. దీంతో వరి దిగుబడులు గణనీయంగా పెంచి దేశాలకు ధాన్యం ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. పంట దిగుబడి ఎక్కువగా వస్తే ధాన్యం రేటు కూడా సరసమైన ధరకు పేదలకు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. దీంతో బియ్యం రేటు కూడా అందుబాటులోకి రానుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు దీనిని బట్టి చూస్తే వరిలో కొత్త వంగడాలను సృష్టించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు మన శాస్త్రవేత్తలు అద్భుతంగా కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. వరిలో కొత్త చరిత్ర దిశగా ప్రస్తుత రకాలతో పోల్చితే రెట్టింపు ఉత్పత్తి చేయవచ్చని త్వరలో నిరూపించబోతున్నారు. ఒక వరికిలో 1000 గింజలు ఉండేలా ఈ కొత్త వంగడాన్ని రూపొం దించే విషయంలో శాస్త్రవేత్తలు చాలావరకు సఫలీకృతులయ్యారు 2027 డిసెంబర్ లోగా ఈ అరుదైన వంగడాన్ని అందుబాటులోకి

మిగతా 3లో

## నరసరావుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం


**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కీలక ప్రకటనలు**

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నిరంతర శ్రామికుడు**



**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుతో కలిసి నరసరావుపేట నియోజకవర్గంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పట్టాభిరామస్వామి గుడిలో మంత్రికి ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేవాదాయ శాఖ సంస్కరణలు,

మిగతా 3లో



## చెక్ బౌన్స్ వ్యవహారంలో తండ్రి, కొడుకులను హత్య చేసిన ప్రత్యర్థులు

**పల్నాడు జిల్లాలో దారుణం**

**చెక్ బౌన్స్ కేసు వ్యవహారంలో హత్య**

**పట్ట పగలే కలకలం సృష్టించిన కిడ్నాప్ వ్యవహారం**

**పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్** చెక్ బౌన్స్ కేసులో కోర్టు కు హాజరు అయిన తండ్రీకొడుకులను ప్రత్యర్థులు దారుణంగా హత్య చేసిన ఘటన పల్నాడు జిల్లాలో బుధవారం సంచలనం సృష్టించింది. పట్టపగలే ఈ కిడ్నాప్ వ్యవహారం కలకలం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి

మిగతా 3లో

## మూడు వంతెనల వద్ద మురుగుకు చెక్

- గృహ యజమానులతో ఎమ్మెల్యే నసీర్ చర్చలు
- పునరావాసం కల్పిస్తామని కమిషనర్ తో కలిసి హామీ..
- ఎమ్మెల్యే చెప్పడంతో అంగీకరించిన గృహ యజమానులు
- వేగవంతంగా డ్రెయిన్ పూర్తి చేస్తామని వెల్లడి

8లో



## పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం

**పోస్టర్లు విడుదల చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల**

**ఇప్పటికే 4 వేలమంది దత్తత**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రపంచ దేశాలకు పెను సవాలుగా నిలిచిన పేదరికాన్ని తరిమికొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపొందించిన సమగ్ర విధానం "పీ4 అని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం జరిగింది. అనంతరం పీ4 పోస్టర్‌ను అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో పూర్తి వివరాలతో (www.zeropovertyp4.ap.gov.in) వెబ్సైట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న తెనాలి వాసుల సహకారం తీసుకుంటూ, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళిక చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో ఎక్కువ మంది మహిళలు యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. 2047 విజన్ లో భాగంగా 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు

మిగతా 3లో

## సహజ ప్రసవాల పెంపుకు శ్రీకారం చుట్టిన వైద్యారోగ్యమంత్రి

**మంత్రి సత్యకుమార్‌ను అభినందించిన జీ.వీ.వీ.ప్రసాద్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పురిటి నొప్పులతో బాధపడే తల్లుల కడుపు కోతలు (సిజేరియన్ ఆపరేషన్లు) కట్టడి చేస్తూ, సహజ ప్రసవాల పెంపుకు ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు రావడం ఆనందదాయకమని ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ హర్షం వ్యక్తం

మిగతా 3లో



**మృతుని కుటుంబానికి నష్టపరిహార చెక్కు అందజేత**

3లో



8లో

**బహుళ అంతస్తు భవనాలకు డ్రైనేజీని ఏర్పాటు చేసుకోవాలి**



**ప్రజా భాగస్వామ్యం తోనే పేదరిక నిర్మూలన**

8లో



# ఆరోగ్యం అనారోగ్యంతో దోస్తీ



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** రోగులకు సేవలందించాల్సిన ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అనారోగ్య వాతావరణంతో ఎంతో కాలంగా దోస్తీ చేస్తున్నారు. రోగాలను నయంచేసే వారే రోగాల బారిన పడుతున్నారు. శుభ్రంగా ఉండాల్సిన ఆరోగ్య కేంద్రాల పరిసరాలు అపరి శుభ్ర వాతావరణంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పాతగుంటూరు పరిధిలోని లాలాపేట ప్రాంతానికి చెందిన ప్రజలకు ఏర్పాటు చేసిన ఆరోగ్య పీధమిక కేంద్రం ప్రహరీ గోడను ఆనుకొని మల, మూత్రాలు విసర్జిస్తుండడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. అక్కడ నుండి వచ్చే వాసనకు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో పాటు ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. ఆ ప్రాంతం లో పనిచేసే పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడక పోవడంతో పరి స్థితి దారుణంగా మారిందని ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాల్లో సున్నం బ్లీచింగ్ చల్లి పరిశుభ్రం చేయాల్సిన పారిశుధ్య సిబ్బంది పట్టించుకోకపోవడంతో అనేక అవస్థలతో పాటు పలు రోగాల బారిన పడాల్సి వస్తుందని, చిన్నారులతే వైరల్ జ్వరాల బారిన పడుతున్నారని స్థానికులతోపాటు ఆరోగ్య సిబ్బంది కూడా ఆమదోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పారిశుధ్య అధి కారులు తగిన చర్యలు తీసుకొని ఆరోగ్య కేంద్రాల వద్ద చోటు చేసుకున్న అపరి శుభ్ర వాతా వరణంను తొలగించి ప్రజలను రోగాల బారినుంచి రక్షించాల్సిందిగా కోరుతున్నారు.

# నరసరావుపేటలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం స్థానిక ఎన్జీవో కాలనీలో రూ. 11 లక్షల జనరల్ ఫండ్‌తో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుందని, నరసరావుపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో స్టార్ 1 ర్యాంకు సాధించడం గర్వకారణమని తెలిపారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేనల సమిష్టి కృషి వల్ల ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం



**గుంటూరు, మేజర్ న్యూస్ :**
ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బి.రామాంజనేయులు అన్ని విషయాలలో ప్రజలకు అండగా నిలబడుతున్నారు. తాజాగా అనారోగ్య పరిస్థితుల వల్ల ఆర్థిక సమస్యలతో ఇబ్బందులుపడుతున్న 82 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను బుధవారం గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మొత్తం 82 కుటుంబాలకు సుమారు రూ. 1.44 కోట్ల చెక్కులను అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదవారి కుటుంబాలకు పెద్దకొడుకులా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే లబ్ధిదారులకు తెలిపారు. గత వైసీపీ పాలనలో పేదవారి సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని, పేదవారు చనిపోతున్నా జగన్మోహన్ రెడ్డి కనికరించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా పేదవారి ప్రభుత్వమని, పేదవారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శాకాంబరీ దేవిగా దుర్గమ్మ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**



నగరంలోని పెద కోనేరు శ్రీ దుర్గా భవాని ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జరిగే అమ్మవారి శ్రీ శాకాంబరీ దేవి అలంకారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవారిని కాయగూరలతో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చక స్వామి కూర్మాల బాల సాయి పూజల నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ కూర్మాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని మూడు రోజులు మూడు విధాలుగా కాయగూరలు, ఆకుకూరలు, శ్రావణమాసం ప్రారంభం రోజు పూలతో అలంకరించి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాకాంబరీ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటే భక్తులకు లేమి అనేది లేకుండా ఉంటుందని, దేశం కూడా సుభిక్షంగా ఉంటుందన్నారు.

# తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిషత్ కార్యలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ సమావేశం నిర్వహించారు. గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం లో మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు .బంగారు కుటుంబాలు ,తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, ప్రాథమిక వైద్యులు, ఇందిర డ్వాక్రా ఏపిఎం సురేష్, దుగ్గిరాల పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద,పంచాయతీ కార్యదర్శులు కూటమి నాయకులు ,సచివాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

**గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేపట్టిన జిల్లా పంచాయతీ అధికారి :**




దుగ్గిరాల, మేజర్ న్యూస్ దుగ్గిరాల . మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి ఇంటి నుండి గార్బేజ్ కలెక్షన్ ఏవిధంగా జరుగుతున్నద నే విషయంపై జిల్లా పంచాయతీ అధికారి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఏ. శ్రీనివాసరావు ,డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు మండలంలో వైయస్సార్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా, కృష్ణాజిల్లా పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, పత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్ బలసాని కిరణ్ కుమార్ లు కోరారు. గుంటూరు రూరల్ మండలం పార్టీ అధ్యక్షులుగా ఇటీవల జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఏ ఎస్ ఆర్ సీడ్స్ అధినేత ఆళ్ల శ్రీనివాసరెడ్డి నియమితులైనారు. ఈ సందర్భంగా బుధవారం గుంటూరు నగరంలోని జే కేసి కళాశాల రోడ్డులోని ఒక హెూటల్లో కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... పార్టీ హై కమాండ్ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుని బాధ్యతలు అప్పగించటం ఆనందకరమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా మండలంలోని ప్రతి గడపకు పార్టీ అధినేత వైయస్ జగన్ గత సుభిక్ష పాలన గురించి వివరిస్తూ పార్టీ జెండాను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం నేతలు "బాబు షూరిటీ... మోసం గ్యారంటీ" పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆళ్ల రవి దేవరాజు పార్టీ అధ్యక్షుడిని ప్రత్యేకంగా సత్కరించారు. అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.





# ఖరీఫ్ సీజన్లో ప్రకృతి వ్యవసాయ విధానంలోకి రైతులను మార్చాలి

**– ప్రతి ఒక్క సిబ్బంది ఏటీఎం, ఏ గ్రేడ్, మోడల్‌లను సాగుచేయాలి**

**– పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రైతు సోదరులందరూ 2025– 26 సంవత్సరంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు రసాయనాలు వీడి, ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేసే విధంగా సిబ్బంది పని చేయాలని, గ్రామాల్లో ప్లాస్టిక్ వీడి పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత కూడా సిబ్బందిపై ఉందని జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు అన్నారు. బుధవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా కార్యాలయం బృందావనంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో ముఖాముఖి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ లో పత్తి పంటలు సాగు చేస్తున్న రైతులు ముందుగా తమ పొలంలో ఘనజీవామృతం ఒక ఎకరానికి 500 కేజీలు చల్లాలని, అదేవిధంగా విత్తనాల రక్షణ కొరకు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి నాటడం వలన, తెగుళ్లు బారి నుండి పంటను కాపాడుతుంది అన్నారు. పల్నాడు జిల్లాలోని వరి, మిరప, వ్యవసాయ రైతులు, తమ పొలాల్లో 30 రకాల విత్తనాలతో పీఎండీఎస్ సాగు చేసి, 45 రోజుల తర్వాత పొలంలో కలయ దున్నటం వలన భూమికి కావాల్సిన జీవవైవిధ్యం పెరిగి ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెంది పంట ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. పల్నాడు జిల్లాలోని ఆరు డివిజన్లో 530 గ్రామాల్లో 46600 రైతులతో 82823 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ విధానాలను కొనసాగేందుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులను సన్నద్ధం చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా మిరప, వరి పంటలు సాగు చేసే రైతులకు కావాల్సిన 12 కిలోల బరువు గల పీఎండిఎస్ విత్తనాలైన, పప్పుధాన్యాలు, నూనె, తీగజాతి, చిరుధాన్యాలు, తృణధాన్యాలైన, పెసర, మినుములు నువ్వులు వేరుశనగ, రాగులు, కందులు జొన్నలు, వంటి 31 రకాల విభిన్న జాతుల విత్తనాలు మహిళా సంఘాల ద్వారా తయారుచేసి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఉంచడం జరిగిందని అన్నారు. ప్రతి క్యాడర్ వారి ఫీల్డ్ తో పాటు కాంపౌండ్ బ్లాక్ 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేసే విధంగా చూడాలని తెలిపారు.

**ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్, సాగు చేయాలి :**



ఎటువంటి రసాయనాలు లేకుండా ఒక పంట వద్దు– పలుపంటలు ముద్దు అనే నినాదంతో పల్నాడు జిల్లాలో పనిచేస్తున్నటువంటి పలు క్యాడర్ లో ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ తమ భూముల్లో ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్ ను సాగు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా క్యాడర్ కు కేటాయించిన గ్రామాల్లోని రైతుల కు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, రసాయనకి ఎరువులు వద్దు – కషాయాలు ముద్దు అంటూ రైతును మార్చే దిశగా సిబ్బంది పని చేయాలని తెలిపారు. పర్యావరణానికి మేలు జరిగే సహజ సిద్ధమైన పేడ, మూత్రం తో తయారు చేసినటువంటి కషాయాలను పంటపై పిచికారి చేయడం వలన రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరిగి అదే విధంగా ప్రజలందరికీ నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజు మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘం పరిధిలో ఎన్ పి ఎం షాపు ఉండే విధంగా చూడాలని, అదేవిధంగా ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో మహిళలు వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో పెరటి తోటలు పెంపకం చేసే విధంగా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏలు సైదయ్య, నందకుమార్, సౌజన్య, అప్పలరాజు, మేరీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నరసరావుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన గణాంకాలను వెల్లడించారు.

**సంక్షేమ పథకాలు:** మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గతంలో టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఈ క్రింది పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆగస్టు 15 నుంచి అమలు చేస్తామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ.ఆడబిడ్డ నిధి తాలుకు 18-59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం.అన్నదాత సుఖీభవ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో రైతులకు రూ.20,000 సాయం. మెగా డీఎస్సీలో 16,347 ఉద్యోగాల సృష్టి గురించి ప్రస్తావించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.10.5 లక్షల కోట్ల అప్పులో ముంచిందని, హంద్రీ-నీవా, తెలుగు గంగ, పోలవరం వంటి ప్రాజెక్టులలో మోసం చేసిందని ఆరోపించారు. అయినప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తోందని తెలిపారు.

**నరసరావుపేట నియోజకవర్గ గణాంకాలు:** 37,500 మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ, 45,000 గ్యాస్ కనెక్షన్లకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ. 26,200 మంది మహిళలకు తల్లికి వందనంలో లబ్ధి.అన్నదాత సుఖీభవ ద్వారా 31,200 మంది రైతులకు సాయం.మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల సృష్టి చేస్తున్నామని అన్నారు. దేవాదాయ శాఖ సంస్కరణలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయ శాఖలో అమలు చేస్తున్న 10 కీలక ప్రణాళికలను వివరించారు.

**1. ఓంకార నామం మంత్రోచ్ఛారణ:** ప్రతి ఆలయంలో ఓంకార నామం తప్పనిసరిగా ఉండాలని నిబంధన.

**2.మధ్యాహ్న భోజన పథకం:** ఆలయాల్లో భక్తులకు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమం.

**3.చెట్ల పెంపకం:** ఆలయ పరిసరాల్లో చెట్ల నాటడం, పెంపకం.

**4.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పండుగ:** ఈ పండుగకు ప్రభుత్వ హోదా ఇవ్వడం.

**5. పాలకవర్గ కమిటీలు:** దేవాలయాలకు పాలకవర్గ కమిటీల ఏర్పాటు.

**6. వేద పాఠశాలల భృతి:** 600 మంది విద్యార్థులకు భృతి అందించడం.

**7. అర్చకుల వేతన పెంపు:** అర్చకులకు రూ.10,000 నుంచి రూ.15,000 వరకు వేతన పెంపు, టీటీడీలో కూడా సంభావన.

**8. బ్రాహ్మణ, నాన్-బ్రాహ్మణ సమానత్వం:** బ్రాహ్మణులతో పాటు నాన్-బ్రాహ్మణులకు కూడా సమాన హక్కుల కోసం చట్ట సవరణ.

**9. కనీస వేతనం:** అర్చకులకు రూ.25,000 కనీస వేతనం ఇచ్చేందుకు నిర్ణయం.

**10. ఆలయాలకు నిధులు:** రాష్ట్రంలోని 5,523 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఒక్కొక్క ఆలయానికి రూ.10,000 చొప్పున రూ.66.27 కోట్లు మంజూరు.ఆలయాల పునర్నిర్మాణం

**ఆలయాల పునర్నిర్మానాలు..** రాష్ట్రవ్యాప్తంగా 998 దేవాలయాల్లో రూ.772 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. .నరసరావుపేటలో 22 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం నిధులు కేటాయించామన్నారు. 5 దేవాలయాల్లో రూ.6 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. .కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానానికి ఉన్న అప్పుల్లో రూ.57 లక్షల అప్పును రద్దు చేసామన్నారు. మరో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం చేస్తామని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేవాదాయ శాఖలో సంస్కరణలు, ఆలయాల అభివృద్ధి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం హామీల అమలు, దేవాదాయ శాఖ సంస్కరణలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఒక్క వరి కంకికి 1000 గింజలు ..!

**మొదటిపేజీ తరువాయి**

తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. .ఆరుగాలం ఆ రక్తాన్ని చెమటలా మార్చి ఎంతో శ్రమపడి పండించిన పంట చివరికి చేతికొచ్చేసరికి తగిన దిగుబడి రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశక్తి అంతేకాదు పెట్టిన పెట్టుబడును కూడా దక్కక కొంతమంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్న రైతులెందరో. కానీ ఇకపై అలాంటి అవసరం ఉండకపోవచ్చు. మీ కోసమే భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు కొత్త తరహా వంగడాన్ని అభివృద్ధి చేస్తున్నారు. దీని ప్రత్యేకత ఏంటంటే చీడపీడలను తట్టుకుని వరి దిగుబడిని పెంచడమే. ఇలాంటి చెడ్డ పిల్లలు ఆశించకుండా ఈ వంగడాన్ని రూపకల్పన చేస్తున్నారు.అసలేంటి ఆ కొత్త రకం వరి విత్తనం? విత్తనం ప్రత్యేకత ఏమిటో చూద్దాం. రైతులు కూడా ఈ విషయాన్ని సమగ్రంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

**సరికొత్త వంగడం అభివృద్ధి :** ఒక ఎకరం భూమిలో సాధారణ రకం వరి విత్తనాలు వేస్తే ఇటీవల కాలంలో కంకికి 150-200 వడ్ల గింజలు దిగుబడి వస్తుంది. మొత్తం సుమారుగా 2 నుంచి 2.5 టన్నుల వరి దిగుబడి వస్తోంది. గత సంవత్సరం అక్టోబరు నెలలో విడుదలైన డీఆర్ఆర్ ధాన్ 75, 76 రకాల్లో వరి కంకికి 450-500 గింజలు వస్తున్నాయి. వీటి ద్వారా 3.5 నుంచి 4.5 టన్నుల మేరకు దిగుబడి వస్తోంది. భారత వరి పరిశోధన సంస్థ (ఇండియన్? ఇన్?స్టిట్యూట్? ఆఫ్? రైస్? రీసెర్చ్?)లో దీనికి రెట్టింపు స్థాయిలో వరి కంకికి వెయ్యి గింజలతో ఎకరానికి 10 టన్నుల మేరకు భారీ ఉత్పత్తి సాధించే దిశగా ఈ కొత్త వంగడం సిద్ధమవుతోంది.

**కొత్త రకం వరి వంగడం..** వీటిపై ప్రాథమిక ప్రయోగాలు పూర్తయ్యాయి. తుది ఫలితాల అనంతరం మరో రెండు సంవత్సరాల్లో ఈ రకం వంగడాలు అందుబాటులోకి తీసుకురానుంది. హైబ్రిడ్‌లో కాకుండా సంప్రదాయ రకాల కలయిక ద్వారా ఈ సంస్థ సైంటిస్ట్?లు కొత్త రకాన్ని సృష్టిస్తున్నారు. తక్కువ కాలవ్యవధిలో సాగయ్యే సన్న రకంగా తెగుళ్లను తట్టుకునే విధంగా ఉండటం వీటి ప్రత్యేకత. గ్లూకోజ్ శాతం తక్కువ ఉండేవిధంగా దీన్ని రూపొందిస్తున్నారు. "కంకికి వెయ్యి గింజలతో ఎకరం విస్తీర్ణం గల భూమిలో పది టన్నులు పండే వరి వంగడం 2027 డిసెంబరు నాటికి అందుబాటులోకి తేవాలని సంకల్పించాం. దీనికి అనుగుణంగా పరిశోధనలు జరుగుతున్నాయి. కొత్త వంగడం వరిలో హిస్టరీ క్రియేట్ చేస్తుంది. ప్రస్తుతం చైనా దేశంలో హైబ్రిడ్ వరి ఎకరానికి 6 టన్నులు వస్తోంది. మేం రూపొందిస్తున్న వరి వంగడం దాన్ని అధిగమిస్తుంది. రైతులకు ఉత్పాదకతను, దేశానికి ఆహారభద్రతను కూడా రెట్టింపు చేస్తుంది. కొత్తరకం విత్తనోత్పత్తికీ అనుకూలం" -ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు

**ఇక్రిశాట్ - ర్యాపిడ్ రాగి :** మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఎదురవుతున్న అనేకరకాల సమస్యలకు సంపూర్ణ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు (మిల్లెట్స్?) పరిష్కార మార్గంగా మారాయి. క్రమేణా మిల్లెట్ల వినియోగం పెరుగుతుండటం వల్ల రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఊదలు, సామలు, అరికెలను మరింతగా వినియోగంలోకి తెచ్చేందుకు విస్తృతంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇక్రిశాట్ (అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ) రాగులపై విస్తృత పరిశోధనలు చేసి, 'ర్యాపిడ్ రాగి' అనే పేరుతో ఓ కొత్త వంగడాన్ని అభివృద్ధి చేసింది.

**ప్రయోజనాలెన్నో :** మనదేశంలో జొన్న, సజ్జల తర్వాత 3 అత్యంత ముఖ్యమైనటువంటి చిరుధాన్యంగా రాగి పంట గుర్తింపు పొందింది. పొరుగు రాష్ట్రమైన ఏపీలో లక్ష ఎకరాల్లో, తెలంగాణలో 13, వేల ఎకరాల్లో సాగవుతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్నటువంటి వంగడాలతో పంట కాలం 135 రోజులుగా ఉండటంతో ఏడాదికి రెండు పంటలు మాత్రమే సాధ్యమవుతున్నాయి. ఇది ప్రయోగాత్మకంగా అమలు అయితే దేశంలోని ఇక్రిశాట్ మరో అద్భుతమైన ఫలితం సాధించినట్లే...

## పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం

**మొదటిపేజీ తరువాయి**

నడిపించేందుకు కూటమి ప్రభుత్వం రూపొందించిన బృహత్తర కార్యక్రమం అన్నారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి, వారికి అవసరమైన మద్దతు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పీ4 ముఖ్య ఉద్దేశమనన్నారు. తెనాలి నియోజకవర్గంలో సుమారు 14280 బంగారు కుటుంబా లను ఇప్పటికే గుర్తించామని వారికి అండగా నిలిచేందుకు 238 మంది ముందుకు వచ్చారన్నారు. వీరు దాదాపు 4000 మందిని దత్తత తీసుకున్నారు.. డేటా వెరిఫికేషన్ అనంతరం వీరి సహాయంతో వారికి ఉపాధి, చదు. వులకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు ఇప్పించడం, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి వైద్య సహాయం తదితర అంశాల్లో సహాయం అందిస్తామన్నారు. త్వరలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమం తెనాలిలో నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్ లా మారుతుందన్నారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, ఎంపీడీవో కొల్లిపర విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు, సహాయ గణాంక అధికారి మహిళా పోలీసులు, స్వర్ణాంధ్రవిజన్ మేనేజ్మెంట్ యూనిట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నష్టపరిహార చెక్కు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు 34వ డివిజన్ దేవాపురంలో నిర్మాణములో ఉన్న కల్వర్టు స్లాబ్ కూలి మృతి చెందిన తోట అప్పారావు కుటుంబ సభ్యులకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మున్సిపల్ కార్యాలయంలో రూ.5 లక్షల నష్ట పరిహార చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... దేవాపురంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరం. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవటానికి రూ.5 లక్షలు పరిహారంగా వారి కుటుంబాన్ని అందజేశాం. వారి కుటుంబ సభ్యులకు కుటుంబ పోషణ నిమిత్తం గుంటూరు రైతు బజార్ లో ఒక షాప్ ఇవ్వటానికి నగరపాలక సంస్థ అంగీకరించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వారి కుటుంబాన్ని ఆదుకోవటానికి తాము ఎప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## చెక్ బౌన్స్ వ్యవహారంలో తండ్రి, కొడుకులను హత్య చేసిన ప్రత్యర్థులు

**మొదటిపేజీ తరువాయి**

బాపట్ల జిల్లా,సంతమగులూరు గ్రామానికి చెందిన ప్రశాంత్ రెడ్డి, విరస్వామి రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇందు.నిమిత్తం చాలా ఏళ్ల నుంచి బెంగుళూరు లో నివాసం ఉంటున్నారు. కొడుకు ప్రశాంత్ రెడ్డి కి, తండ్రి విరస్వామి రెడ్డి కి రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీల్లో భాగస్వాములతో గత కొంతకాలం నుండి వివాదాలు ఉన్నట్లు తెలిసింది. ఈ వివాదాలపై కోర్టులలో చెక్ బౌన్స్ కేసులు నడుస్తున్నాయి. ఇరువురికి చెందిన చెక్ బుక్కులు తీసుకొని ప్రత్యర్థి భాగస్వాములు గడ్డం అనీల్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని ఒంగోలు, అద్దంకి,నరసరావుపేట పలు ప్రాంతాలలో చెక్ బౌన్స్ కేసులు వేసినట్లు చెబుతున్నారు. ఈ కేసులను పురస్కరించుకొని. బుధవారం నరసరావుపేటలో కోర్టులో వాయిదాల నిమిత్తం ప్రశాంత్ రెడ్డి, వీరాస్వామి రెడ్డి బెంగుళూరు నుండి బుధవారం నరసరావుపేట.వచ్చారు. స్థానిక కోర్టు సమీపంలో ఉన్న హొటల్ కి వెళ్లి టిఫిన్ తిని బయటికి వస్తున్న ప్రశాంత్ రెడ్డి, వీరాస్వామి రెడ్డిని గడ్డం అనీల్ రెడ్డి కొందరు వ్యక్తులు కలసి కిడ్నప్ చేసినట్లు చెబుతున్నారు. కిడ్నాప్ కు గురైన ప్రశాంత్ రెడ్డి, వీరస్వామి రెడ్డి లను బాపట్ల జిల్లా సంతనూతలపాడు గ్రామ పరిధిలో దారుణంగా హత్య చేశారు. ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ హత్య కు వ్యాపార లావాదేవీలే ప్రధాన కారణం అని తెలిసింది. హత్యకు పాల్పడిన వారు,హత్య చేసిన వారు సంతమగులూరు మండలం కు చెందిన చిన్న ముఠా సభ్యులుగా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి నాపూర్వాపరాలు విచారించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సహజ ప్రసవాల పెంపుకు శ్రీకారం చుట్టిన వైద్యారోగ్యమంత్రి

**మొదటిపేజీ తరువాయి**

చేశారు. ఇదే విషయమై ప్రసాద్ బుధవారం పత్రికల వారితో మాట్లాడుతూ, సహజ ప్రసవాలను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇందుకోసం ప్రసూతీ సేవల్ని అందించేందుకు సహాయకులను సైతం ప్రభుత్వం నియమించనున్నదన్నారు. ఈ ప్రసూతి సహాయకులకు ఏడాదిన్నర సమగ్ర శిక్షణను ఇవ్వనున్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, సిజేరియన్ సర్జరీల సంఖ్యను తగ్గించి సహజ ప్రసవాలను పెంచే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ ఈ చక్కని నిర్ణయం తీసుకున్నారన్నారు. గర్భవతులకు పురిటి నొప్పులను తట్టుకునేందుకు శిక్షణ మరియు సలహాలు అందించనున్నారని, ఇందులో యోగా, ధ్యానం, శ్వాస వ్యాయామాలు మరియు సహజ ప్రసవానికి సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సహజ ప్రసవాలకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరచడం, తప్పనిసరి పరిస్థితుల్లో అత్యవసర సిజేరియన్ సర్జరీలకు సిద్ధంగా ఉండేలా వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. గర్భిణీ స్త్రీలకు సమతులాహారం, ఫైబర్ ఆహారం మరియు తగినంత నీటిని తీసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఇది సహజ ప్రసవానికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. సహజ ప్రసవ ప్రయోజనాల విషయానికొస్తే, సహజ ప్రసవ తల్లులు వేగంగా కోలుకోవడం, శస్త్రచికిత్స సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుందన్నారు.ముఖ్యంగా, తల్లిపాల ద్వారా శిశువులకు వ్యాధి నిరోధక శక్తి అంది, శ్వాసకోశ వ్యాధులు మరియు విరేచనాల నుండి రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఇన్ని ప్రయోజనాలున్నా సహజ ప్రసవాలపై దృష్టి సారించిన వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ ను ప్రతీ ఒక్కరూ తప్పక అభినందించాలని ప్రసాద్ కోరారు.

# మైనారిటీల కోసం లైబ్రరీ నిర్మాణం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని జామియా మసీదు వద్ద రూ. 10 లక్షల ఎంపీ నిధులతో మైనారిటీల కోసం లైబ్రరీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అంజుమన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితో స్వచ్ఛ సర్వేక్షన్‌లో మున్సిపాలిటీకి స్టార్ 1 ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే, మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుంటారని, సమ్మె చేసిన కార్మికుల జీతాలు పెంచి వారి కోరికలు నెరవేర్చినట్లు వెల్లడించారు. అంజుమన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల సమస్యలను పట్టించుకోలేదని, అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణం ఆగిపోయినట్లు విమర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చొరవతో జామియా మసీదు నిర్మాణం కొనసాగుతున్నదని, మసీదుకు గేటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని కూడా ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూ. 10 లక్షల ఎంపీ నిధులతో మైనారిటీ లైబ్రరీ నిర్మాణం శుభపరిణామమని, ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన ఎమ్మెల్యేకు కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఈ లైబ్రరీ నిర్మాణం మైనారిటీ సంఘాలకు విద్య, సాంస్కృతిక అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చింతలపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది







**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి, దుగ్గిరాల గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయబాబు మాట్లాడుతూ రైతులు అందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంటల బీమా ప్రీమియం చెల్లించి ,విపత్తుల సమయంలో పంట నష్టాల నుంచి రైతులను కాపాడుకోవచ్చునని తెలియజేశారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా . 11 మంది రైతులు పంటల భీమా పథకం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని అన్నిరైతు సేవ కేంద్రాల్లో పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఇప్పటివరకు 55 ఎకరాలలో పంట నమోదు జరిగిందని రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని. ఎం ఏ ఓ విజయబాబు రైతులకు సూచించారు.

## పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేయండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో పారిశుధ్య మెరుగుదలకు అధికారులు కృషి చేయాలని ఆరోగ్యశాఖాధికారి మొవ్వ ఏసుబాబు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మూడవ వార్డులోని ఈటి కాలనీ, నందుల పేట జరుగుతున్న ప్రాంతాలలో పారిశుధ్య జరుగుతున్న పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం కంపోస్ట్ యార్డ్ లో చెత్త తరలించే వాహనాలను, వర్మీ కంపోస్ట్ ను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ తయారు విధానాన్ని పరిశీలించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

## హరిహర వీరమల్లు రికార్డులు సృష్టిస్తుంది




**లాలుపురం గుంటూరు మేజర్ న్యూస్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం రికార్డులు సృష్టించనుందని లాలుపురం జనసైనికులు ధీమా వ్యక్తం చేశారు. జాతీయ రహదారి సమీపంలోని పార్టీ కార్యాలయంలో చిత్రం విడుదల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. శ్రీను మాస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## మండల కేంద్రమైన నకరికల్లు పోలీస్ స్టేషన్‌లో సత్తనపల్లి సర్కిల్ సి ఎ కిరణ్ సందర్శించారు

**నకరికల్లు మేజర్ న్యూస్ :**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ గారి ఆదేశాల మేరకు నకరికల్లు పోలీస్ స్టేషన్ ను సందర్శితం జరిగిందని అదేవిధంగా మండలంలో ఎలాంటి అవాంచిన సంఘటనలు వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని అలాంటి వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు అదేవిధంగా మండలంలో పేకాట జూదం అనేది జరుగుతుందని మా దృష్టికి రావడం జరిగిందని అలాంటివారు ఎవరైనా సరే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో నకరికల్లు ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం

▸ **పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల**



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాలకు పెను సవాలుగా నిలిచిన పేదరికాన్ని తరిమికొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపొందించిన సమగ్ర విధానం పీ4 %-% పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం అని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బుధవారం సచివాలయంలో తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం నిర్వహించారు. అనంతరం పీ4 పోస్టర్‌ను అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో పూర్తి వివరాలతో (www.zeropovertyp4.ap.gov.in) వెబ్సైట్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న తెనాలి వాసుల సహకారం తీసుకుంటూ, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళిక చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో ఎక్కువ మంది మహిళలు యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. 2047 విజన్ లో భాగంగా 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు కూటమి ప్రభుత్వం రూపొందించిన బృహత్తర కార్యక్రమం అన్నారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి, వారికి అవసరమైన మద్దతు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పీ4 ముఖ్య ఉద్దేశమనన్నారు. తెనాలి నియోజకవర్గంలో సుమారు 14280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని వారికి అండగా నిలిచేందుకు 376 మంది ముందుకు వచ్చారన్నారు. వీరు దాదాపు 3289 మందిని దత్తత తీసుకున్నారు.. డేటా వెరిఫికేషన్ అనంతరం వీరి సహాయంతో వారికి ఉపాధి, చదు. వులకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు ఇప్పించడం, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి వైద్య సహాయం తదితర అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమం తెనాలిలో నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్ లా మారుతుందన్నారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, తెనాలి ఎమ్మార్వో గోపాల కృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, ఎంపీడీవో కొల్లిపర విజయ లక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు, సహాయ గణాంక అధికారి మహిళా పోలీసులు, స్వర్ణాంధ్రవిజన్ మేనేజ్మెంట్ యూనిట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు కటౌట్‌కు పాలాభిషేకం




**పెదపలకలూరు గుంటూరు మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 40 డివిజన్ పెద్ద పలకలూరు శివాలయం నందు పూజా కార్యక్రమం నిర్వహించినారు. వీరమల్లు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, పార్టీ శ్రేణులను జనసేన పార్టీ నాయకులను మెగా అభిమానులు చిత్రాన్ని విజయవంతం చేయాలని ర్యాలీ కార్యక్రమం నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ నాయకులు నాగినేని సునీల్ కుమార్, డివిజన ప్రెసిడెంట్ విన్నకోట మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ అడపాల శివ నాగేశ్వరరావు, కార్యదర్శులు అల్లం బ్రహ్మం, కోటి శ్రీనివాస్, ముత్యం శ్రీనివాసరావు, సి హెచ్ వెంకటేశ్వరరావు, జన సైనికులు వీర మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలానే 24 వ తారీకు ఉదయం 7 గంటలకు JLE థియేటర్ వం-కు చిత్ర విజయానికి ఆశిస్తూ భారీ బైక్ ర్యాలీ కేక్ కటింగ్ కార్యక్రమం, పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## పెట్రోల్ పోసి కారు దగ్ధం చేసిన నిందితుడిని అరెస్ట్ చేసిన బండ్లమోటు పోలీసులు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :**
వినుకొండ నియోజకవర్గం బండ్లమోటు పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి మండలం, మూగచింతలపాలెం గ్రామంలో పెట్రోల్ పోసి కారును తగలబెట్టిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్టు బండ్లమోటు ఎస్సై బాలకృష్ణ మీడియాకు వెల్లడించారు.

బండ్లమోటు ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది సెప్టెంబర్ 20, 2024న మూగచింతలపాలెం గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకుడు పోక వెంకట్రావు తన ఇంటి ముందు పార్క్ చేసిన కారు అర్ధరాత్రి సమయంలో అకస్మాత్తుగా తగలబడింది. ఈఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు, ఉద్దేశపూర్వకంగానే కారును దగ్ధం చేసినట్లు గుర్తించారు. నిందితుడు అర్ధరాత్రి సమయంలో బొల్లాపల్లిలోని ఓ పెట్రోల్ బంకులో పెట్రోల్ కొనుగోలు చేసి,దానిని ఉపయోగించి కారును తగలబెట్టినట్లు దర్యాప్తులో తేలిందని ఎస్సై పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్టు మీడియా సమావేశంలో బండ్లమోటు SI బాలకృష్ణ తెలిపారు.



# ప్రార్థమిక ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకోండి

▸ **డాక్టర్ మొహమ్మద్ ఫిర్దోస్**



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** లాలాపేట ప్రాంత ప్రజల కోసం పాత గుంటూరు అంకమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఉచిత సేవలను వినియోగించుకోవాలసిందిగా ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ మొహమ్మద్ ఫిర్దొస్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగులకు 60 రకాల పరీక్షలను వారివారి ఆరోగ్య పరిస్థితి నిబట్టి ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో విరోచనాలు, జ్వరంతో బాధ పడుతూ వచ్చేవారికి ఆరోగ్య కేంద్రంలోనే ఉంచి సెలైన్ ఎక్కించి సాయంత్రం వరకు ఉంచి పంపడం జరుగుతుందన్నారు. అనారోగ్యం తో వచ్చిన వారికి కావాల్సిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కేంద్రం పని చేస్తుందాన్నారు. అయితే ఒపీ మాత్రం 12గంటల వరకే ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి రోజూ సుమారు 60 నుంచి 80 వరకు వైద్య పరీక్షల నిమిత్తం వస్తోంటారని వివరించారు.

**ఆరోగ్య కేంద్రంలో మంచినీటి కొరత:**

ఆరోగ్య కేంద్రంలో మంచి నీటి సదుపాయం లేకపోవడంతో సిబ్బందితో పాటు కేంద్రానికి వచ్చే రోగులు వారితోపాటు వచ్చే బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది అయితే మంచి నీటిని బయట కొనుగోలు చేసుకొని త్రాగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మౌళిక సదుపాయమైన మంచి నీరు కూడా లేకపోవడం దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకోసం ప్రాధామిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారే కాని కొన్ని కేంద్రాలలో మంచినీటి సౌ కర్యం కల్పించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి, వచ్చే రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలిసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# టిజెపియస్‌లో ర్యాగింగ్ సైబర్ క్రైమ్ పై అవగాహన



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** స్టానిక టి జె పి యస్ కళాశాల లో బుధవారం ఇంటర్మీడియట్, డిగ్రీ, పి జి విద్యార్థులకు ర్యాగింగ్, సైబర్ క్రైమ్ గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లో ముఖ్య అతిధిగా వెస్ట్ డి యస్ పికె అరవింద్ విచ్చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడు తూ... విద్యార్థులు ర్యాగింగ్ భూతం జోలికి వెళ్లి అందమైన జీవితాలని అందకారం చేసుకోవద్దని ప్రతి ఒక్కవిద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని తల్లితండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని చక్కగా చదువు కోవాలని తెలియచేశారు. అదే విధంగా ఈరోజులలో అందరూ సెల్ ఫోన్స్ వినియోగించడం మూలంగా సైబర్ క్రైమ్‌కి సంబంధించి నేరాలు కూడా ఎక్కువగా జరుగు తున్నాయని, వాటి మీద అవగాహన కలిగివుంటే మనకు నష్టం కలగకుండా ఉంటుందని చెప్పారు. తెలియనటువంటి మెసేజ్ లు కానీ, ఇతర లింక్‌లు కానీ, మనకు ఆశ చూపి మీరు లాటరి గెలుచుకున్నారు అనేటువంటి వాటికి దూరంగా ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వర్లు, యస్ ఐ రామాం జనేయులు, ఇతర పోలీస్ అధికారులు, వైస్ ప్రిన్సిపాల్. భాను మురళి, కళాశాల యాంటీ ర్యాగింగ్ కన్వినర్ మేజర్ పి కుమార్ రాజా, సభ్యులు సి హెచ్ రాంబాబు, డాక్టర్ జె వి సుధీర్ కుమార్, ఇంటర్మీడియట్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్, వ్యాయామ అధ్యా పకులు వాసుదేవ రావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్ల దుస్థితిపై హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలపై హర్షం

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు**



**మంగళగిరి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై పలుమార్లు గత ప్రభుత్వ హయాంలో విజ్ఞాపనలను ఇచ్చినా అరకొర సదుపాయాలే గాని,పూర్తి వసతులు–అన్ని హాస్టళ్ల లో ఏర్పాటు చేయడం లేదని,వీటి నిర్వహణ– పర్యవేక్షణలపై హైకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలంటూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇక నుండైనా అవినీతికి తావులేని నిర్వహణ– పర్యవేక్షణా పద్ధతులను అధికారులు అవలంబించాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్లకోసారి వచ్చే ప్రతి ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయన్నారు. కానీ విద్యార్థులు పడుకోవడానికి కనీసంమంచాలు–పరుపులు కూడా లేకుండా నేలపై పరుండ బెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాలు కేటాయించే నిధులన్నీ అవినీతి అధికారులు–గుత్తేదారులకు లబ్ధి చేకూర్చేందుకే పనులు చేపడుతున్నారా?..అంటూ ధర్మాసనం ప్రశ్నించాల్సి రావడం విచారకరమన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరన్నా తమ బిడ్డల్ని కటిక నేలపై పరుండ బెడతారా?.. అంటూ, అటువంటప్పుడు హాస్టళ్ల లో ఉండే నిమ్నకుల–పేద వర్గాల బిడ్డలను మంచాల పైన–పరుపుల పైన పండుకొని, సుఖ నిద్రకు అవకాశం ఎందుకు కల్పించలేకపోతున్నారంటూ హైకోర్టు ప్రశ్నించాల్సి రావడం,ప్రభుత్వ వర్గాలకు చెంపపెట్టుగా భావిస్తున్నామన్నారు. అనాదిగా ఆదిపత్య–పెత్తందారీ– మనువాద సమాజంలో సామాజిక అణిచివేతకు–ఆర్థిక దోపిడీకి గురైన నిమ్న జాతుల పిల్లల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తించడం,సామాజిక న్యాయానికి తూట్లు పొడవడమే నన్నారు. దళితులు– గిరిజనులు–వెనుకబడిన తరగతుల బిడ్డలుగా పుట్టడమే వారు చేసిన పాపమా?!.. అంటూ కేసన ఆవేదన చెందారు.

బాలల హక్కుల రక్షణ జాతీయ కమిషన్(ఎన్సీపీసీఆర్) మార్గదర్శకాల ప్రకారం,ఇప్పటికైనా అన్ని ప్రభుత్వ హాస్టళ్ల లో కనీస మౌలిక సదుపాయాలు– నాణ్యమైన ఆహారం, విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారుల దేనన్నారు. వసతి గృహాల నిర్వహణ–సౌకర్యాల కల్పన విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. సంక్షేమ శాఖ అధికారులతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా జోక్యం చేసుకొని,పూర్తిస్థాయి పర్యవేక్షణలతో హాస్టళ్ళ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని కోరుకుంటున్నామన్నారు. ఆ విధంగా వసతి గృహాల్లో పరిస్థితుల మెరుగుదలకు కార్యాచరణ ప్రణాళికను హైకోర్టు ధర్మాసనం అఫీడవిట్ రూపంలో సి.ఎస్. విద్యానంద్ ను కోరడం సంతోషదాయకమన్నారు.ప్రతి జిల్లాలో సీనియర్ అధికారులతో అన్ని హాస్టళ్ళ తనిఖీలు చేయాలని,ఆ నివేదికలను తమ ముందు ఉంచాలని కోరిన ధర్మాసనానికి రాష్ట్ర బీసీ సమాజం తరపున శంకరరావు ధన్యవాదాలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తెలిపారు. బుధవారం మండలములోని బలుసుపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 100 కోట్లకు పైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామంలో ఇంటింటికి సంక్షేమ పథకాలతో ముద్రించిన కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా,ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, బలుసుపాడు గ్రామ టిడిపి నాయకులు గంట పాపయ్య, బండి అప్పారావు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్ళు చరిత్ర సృష్టిస్తుంది

**– జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**
**– ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు**

**గుంటూరు, మేజర్ న్యూస్:** పవన్ కళ్యాణ్ నటించిన "హరిహర వీరమల్ళు" సినిమా చరిత్ర సృష్టిస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పవన్ కళ్యాణ్ గత చిత్రాలు ఒక ఎత్తు ఈ సినిమా ఒక ఎత్తు అంటూ అయన వ్యాఖ్యానించారు. గురువారం విడుదల కానున్న హరిహర వీరమళ్ళు సినిమా విజయవంతం కావాలంటూ బుధవారం శ్రీనివాసరావుతోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి హీరో పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో స్వామి వారికీ అర్చన చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తరువాత వస్తున్న మొదటి సినిమా కావటంతో ప్రజల్లో భారీ అంచనాలు ఉన్నాయన్నారు. దీనికి తోడు పవన్ కళ్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా కావటంతో సినిమా కోసం అభిమానుల ఎంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రీమియర్ షో నుంచే బాణాసంచా కాల్చుతూ , కేక్ కట్ చేస్తూ అభిమానుల సంబరాలు అంబరాన్ని తాకనున్నాయని ఆళ్ళ హరి అన్నారు. పూజాది కార్యక్రమాల్లో ఆలయ కమిటీ కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు, నాజర్ వలి, షేక్ మెహబుబ్ బాషా, ఫణి శర్మ , కొత్తకోట ప్రసాద్, చింతకాయల సాయి ,బద్రి, అంజి, స్టూడియో బాలాజీ , రాఘవులు , కుమారస్వామి, మల్లి, వెంకట్, సుబ్బారావు, శ్రీకాంత్, పవన్, నాగభూషణం, రాసంశెట్టి బుజ్జి , సాగి నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ నియోజకవర్గ 24వ మహాసభను జయప్రదం చేయాలి




**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఈనెల 25న నిర్వహించ తలపెట్టిన సీపీఐ మంగళగిరి నియోజకవర్గ 24వ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. నగరంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తూ పేదల కోసం అనేక పోరాటాలు చేసి ఇళ్ల నిర్మాణం సాధించిందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిన పార్టీ అన్నారు. భవిష్యత్తులోనూ అనేక సమస్యలపై ఉద్యమ ప్రణాళికలు రూపొందించేందుకు మహాసభలో చర్చలు, తీర్మానాలు చేపడుతుందని తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు, ఆహ్వానితులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, కె. కాశయ్య, ఎ. ప్రభాకర్, మండల కార్యదర్శి జె. జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు ఆషాడ సారె

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని బైపాస్ దుర్గా నగర్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, తెలుగు మహిళా నాయకురాలు శ్రీమతి అనిత దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మన్నెం దంపతులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుంచి ప్రతి ఏడాది అమ్మవారికి ఆషాడ సారే సమర్పిస్తున్నామని అదే మాదిరిగా ఈ ఏడాది కూడా అమ్మవారికి సారె సమర్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళడానికి ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్తున్న రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు అమ్మవారు ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం ప్రతినిధులు తలశీల జయలక్ష్మి, మన్నెం సుశీల, కట్టా నాని, మన్నెం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 25న అయోధ్యస్వామి 20వ ఆరాధన



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని 75 తాళ్లూరు గ్రామంలో ఈనెల 25వ తేదీన అవధూత అయోధ్య స్వామి 20 ఆరాధన మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ, రామ కృష్ణలు బుధవారం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 రోజుల నుండి గురు చరిత్ర పారాయణం,భక్తులచే నిర్వహించారు. 24వ తేదీ ఓం సాయినాథ జై అయోధ్య స్వామి జై అంటూ భజనవలి, 25వ తేదీ వేద బ్రాహ్మణులతో మంగళ వాయిద్యాలు నడుమున తోరనపాకు, ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక గురువులచే సత్సంగం సంస్కృతి కార్యక్రమాలు, భక్తులకు తీర్థప్రసాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# గడపగడపలో సంక్షేమం

- **వాడవాడలా అభివృద్ధిలి**
- **ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయం**
- **గుంటూరు తూర్పులో కనీవినీ ఎరుగని ప్రగతి**
- **నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఒక మైలు రాయి**
- **రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి పెద్ద పీట**
- **గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**
- **57వ డివిజన్ లో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం నిర్వహణ**
- **రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరులోని 57వ డివిజన్ గడ్డిపాడు, గణేశ్ నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ కు తెలిపారు. అనంతరం స్థానికంగా ఎమ్మెల్యే రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యలపై వెంటనే అధికారులకు ఆదేశాలిచ్చారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిగా అధిగమించి ప్రగతికి ముందడుగు వేస్తున్నామని వెల్లడించారు. నందివెలుగు బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఇది గుంటూరు-డెల్టా వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో 90 శాతం అమలు చేశామని, మిగిలిన వాటిపైనా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్,కార్పొరేటర్ రిహానా, క్లస్టర్ ఇంచార్జ్ వేల్పూరి కిరణ్ చట్టా కనకారావు, పల్లె పోగు రమేష్, వెంకటేశ్వరావు, వాసు కాసింబాబు, రమాదేవి, దాసు మాస్టర్, బెనర్జీ మాస్టర్, చాట్ల విజయబాబు, ఆగ్నేస్, అప్పారావు, కుమార్, నూర్, కోటేశ్వరరావు, శోభన్ బాబు, అంకారావు, పవన్, శివ కృష్ణ,వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# హామీల అమలులో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం

**- ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి బలసాని కిరణ్**




**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరం గా విఫలం అయ్యిందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రతిపక్షం పై అనవసర కేసులు పెట్టి పక్కదోవ పట్టిస్తున్నారని ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి బలసాని కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం నియోజకవర్గం కేంద్రం ప్రత్తిపాడులో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలలో కావాస్తున్న సూపర్ సిక్స్ హామీలు మాత్రం అమలు చేయడం లేదని, ప్రతిపక్షంపై కేసులు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అయన అన్నారు. రైతులను ఆదుకునే విషయంలో జగనన్న ఎప్పుడు ముందుండే వారని రైతు భరోసా సకాలంలో అందించి రైతులను ఆదుకున్నారని చంద్రబాబు వచ్చి 14 నెలలు గడిచిన ఇంకా రైతులకు రైతు భరోసా అందించలేదన్నారు. జగనన్న పథకాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం పేరుతో 35 లక్షల మంది తల్లులు ఖాతాలో డబ్బులు వేయకుండా మోసం చేశారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాన్ని తుంగలో తొక్కారని ప్రజలు జగనన్న కన్నా ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశ చూపి ఓట్లు దండుకున్నారని మోసం ఎక్కువ కాలం ఉండదని మరల వైసీపీ ప్రభుత్వం వస్తుందని అన్నారు. ఏదైనా ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని కేసులకు భయపడేది లేదని పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో నా వంతు కృషి చేస్తానని ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గుండు నాగరాజు, కొత్త మల్లాయ పాలెం సర్పంచ్ లక్ష్మా రెడ్డి, పలు గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం వస్తే చాలు చెరువులుగా మారుతున్న రోడ్లు

**- పెద్ద కాల్వల ఆక్రమణతోనే సమస్య**
**- ప్రజలు, వ్యాపారులు సహకరిస్తే ముంపు సమస్య నుంచి విముక్తి**

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణ నిజ స్వరూపం కురుస్తున్న వర్షాలతో బయట పడుతుంది. ఇటీవల ఒక్క గంట పాటు కురిసిన భారీ వర్షానికి రోడ్లు చెరువులను తలపింపచేశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఏటా చిలకలూరిపేట పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, కాల్వల్లో పూడిక తీత పనులకు కోట్లు వెచ్చిస్తున్నా పరిస్థితిలో ఎటువంటి మార్పు కనబడకపోవడం శోచనీయం.కొన్ని సమస్యలకు పరిష్కారం ముందుగా మేల్కొవటమే. రానున్న సమస్యను ముందుగా గుర్తించి వాటిని పరిష్కరించటమే. ఇందుకు అధికారులకు కావల్సింది ముందు చూపే. ఆ చూపు కరువైనప్పుడు ప్రజలకు ఇక్కట్లు తప్పవు.ఒకవైపు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రానున్న ముంపును ముందే గుర్తించి ఏడాదిగా పలు మార్లు అదేశాలు జారీ చేసినా పరిస్థితిలో మార్పు రాకపోవడం విశేషం, 2013 అక్టోబర్‌లో వచ్చిన అకాల వర్షాలు పట్టణాన్ని ముంచెత్తాయి. జనజీవనం అస్థవ్యస్థమైంది. పట్టణ నడి బొడ్డున గడియారస్థంబం సెంటర్, మార్కెట్ సెంటర్‌లో సైతం వర్షపు నీరు దుకాణాల్లో చేరి లక్షలాది రూపాయాల నష్టం మిగిల్సింది. లోతట్టు ప్రాంతాలల్లో గుడిసెలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. పట్టణంలో గమ్యం లేని కాల్వలు, కాల్వలను ఆక్రమించుకొని కట్టిన భవనాలు, పూడికలు తీయక వదిలివేయటం, శిధిలమైన కాల్వలతో ప్రజల జీవణ విధానం అస్తవ్యస్థమౌతుంది. చిన్నపాటి వర్షానికే కాల్వల ద్వారా పట్టణానికి దూరంగా వెళ్లిపోవల్సిన వరద నీరు రోడ్లపైకి, లోతట్టు ప్రాంతాలల్లో ఇళ్లలోకి ప్రవేశించటం ఇక్కడ పరిపాటిగా మారుతుంది. చిలకలూరిపేట మేజర్ పంచాయతీ నుంచి 1964లో గ్రేడ్-3 మున్సిపాలిటీగా ఆవిర్భవించింది. 1980లో గ్రేడ్ -2గా, 2001లో గ్రేడ్-1 అప్ గ్రేడ్ అయ్యింది. ప్రస్తుతం 34 వారులు కలిగి ఉన్న పట్టణం 18.13 చదరపు కిలో మీటర్లు విస్తరించి ఉంది. మూడు గ్రామాల విలీనంతో పట్టణ వైశాల్యం గణనీయంగా పెరగటంతో పాటు 38 వార్డులకు చేరుకోంది చిలకలూరిపేట మున్సిపాలిటిగా అవతరించి 50 సంవత్సరాలు నిండాయి. గ్రేడ్ -1గా ఉన్న పట్టణంలో రోజుకు 80 లక్షల మురుగునీరు విడదలౌతుంది. పట్టణంలోని ప్రధాన కాల్వలు ఏళ్ల నాడే శిదిలావస్తకు చేరాయి. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రధాన డ్రైన్లు ఏళ్లనాడే వాటి రూపు కోల్పాయాయి. ఇది ఇలా ఉంటే పట్టణంలో ఉన్న 13 ప్రధాన కాల్వలు సైతం ఆక్రమణకు గురియ్యాయి. అంటే ఈ ప్రాంతంలో కనీసం పూడికలు తీయలేని పరిస్థితి ఉంది.





ఈ పరిస్థితిని గమనించే కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించి, కాల్వలో ఏళ్ల నాడు పేరుకు పోయిన పూడికలు తీశారు. పట్టణంలోని మిగిలిన ప్రాంతాల్లో సైతం ఆక్రమణలు తొలగించి పట్టణాన్ని ముంపు భారీ నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాపారులు, ప్రజలు కూడా సహకరించి కాల్వలపై ఉండే ఆక్రమణలను స్వచ్ఛంధంగా తొలగించుకుంటే ఈ పరిస్థితి నుంచి బయటపడే అవకాశం ఉంది.

# భృగబండ కందులావారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని భృగబండ కందులవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ బి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (%ూా-×జ%) ద్వారా కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే వాతావరణ ప్రతికూల మార్పులతో పంట నష్టం నుండి కలిగే ఆర్థిక ఇబ్బందుల నుండి రైతులను ఆదుకొనుటకు "పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం" క్రింద ఖరీఫ్ - 2025 సీజన్ లో ప్రత్తి పంటను సాగు చేసే రైతులు ప్రత్తి పంటకు భీమా కొరకు ఎకరాకు ప్రీమియం రూ.1900/. చెల్లించి మీ యొక్క ప్రత్తి పంటకు భీమా చేసుకోవాలని సూచించారు. ఒకవేళ వాతావరణ ప్రతికూల మార్పులతో పంట నష్టం కలిగినట్లయితే భీమా మొత్తం రూ.38000/. పొందవచ్చని తెలియ జేశారు. ఈ పంటల భీమా పథకం పొందటం కొరకు వ్యవసాయ రుణం పొందిన రైతులు మీ యొక్క బ్యాంకు శాఖా ద్వారా భీమా ప్రీమియంను చెల్లించవచ్చు. వ్యవసాయ రుణం పొందని రైతులు మీ యొక్క దగ్గర లోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా మీ సేవా సెంటర్ లేదా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రం నందు సిబ్బందిని సంప్రదించి పంటల భీమా చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క "పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం" యొక్క గడువు చివరి తేదీ 31.7.2025. కావున రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పంటల భీమా పథకం ద్వారా పప్పు ధాన్యాలు ఎండు మిరప పంటను జూలై 31,2025 తేదీ లోపు పంటల భీమా కొరకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. వరి పంటను సాగు చేసే రైతులు ఆగస్టు 15, 2025 లోపు పంటల భీమా కొరకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. పప్పు ధాన్యాలు కు రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ. 40/బి చెలించినచో పంట దిగుబడి తగ్గినట్లయితే దాని ఆధారం గా భీమా మొత్తం రూ.20000/బి పొందవచ్చని తెలియ జేశారు. ఎండు మిరప పంటను సాగు చేసే రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ. 360/బి చెలించినచో పంట దిగుబడి తగ్గినట్లయితే దాని ఆధారం గా భీమా మొత్తం రూ.90000/బి పొందవచ్చని తెలియ జేశారు. వరి పంటను సాగు చేసే రైతు కట్టవలసిన ప్రీమియం ఎకరాకు రూ. 80/బి చెలించినచో పంట దిగుబడి తగ్గినట్లయితే దాని ఆధారం గా భీమా మొత్తం రూ.40000/బి పొందవచ్చని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీ బి సుబ్బారెడ్డి , ఏ ఇ వో జానీ భాష, వి ఏ ఏ ఎన్ జీవన జ్యోతి, మల్లారెడ్డి , బూతుకురి కోటిరెడ్డి , అన్నదాసు వెంకట రామయ్య , రైతులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ స్కీమ్ గురించి ఆరా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణం మెయిన్ రోడ్ నందు గల ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, గెయిల్ స్వచ్ఛంద సంస్థవారు హాస్పిటల్ కి బహుకరించిన పరికరములను, ఫర్నిచర్ను పరిశీలించి ప్రారంభించారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ స్కీమ్ గురించి ఆరా తీశారు. వచ్చిన రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని డాక్టర్స్, కమిటీ సభ్యులను కన్నా లక్ష్మి నారాయణ కోరారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను ఈ నెల 25వ తేదీన మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సందర్భంగా గెస్ట్ హౌస్ ను శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో



వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఆనాధ అశ్రామమునకు ఫ్రూట్స్, వస్త్రాలు బియ్యం పంపిణి




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరియు రోటరీ క్లబ్ సంయుక్త అద్వర్యం లో విధ్యార్ధులచే అమ్మ నాన్న ప్రేమాలయం ఆనాధ అశ్రామమునకు బియ్యము, ఫ్రూట్స్ మరియు వస్త్రాలు పంపిణి కార్యక్రమము నిర్వహించడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు కళాశాల ఎన్ఎస్ఎస్ విధ్యార్ధిని విధ్యార్ధులు మాట్లాడుతూ మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆనాధ అశ్రామమునకు పంపించరాదు అని పంపించిన చో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేయటం జరిగింది అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్ గంగాధర్ చెప్పారు ఈ కార్యక్రమములో భాగంగా ఎన్ఎస్ఎస్ విధ్యార్ధిని, విధ్యార్ధులు అమ్మనాన్న ప్రేమాలయం ఆనాధ అశ్రామమునకు బియ్యం దాన కార్యక్రమము నిర్వహించి నందుకు, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా అభినందించటము జరిగింది మా కళాశాల చెందిన విధ్యార్ధులు చదువుతో పాటు, సేవ కార్యక్రమములో ఎల్లప్పుడు ముందు ఉంటారు అని కళాశాల చైర్మన్ షేక్. మీరావలి తెలియచేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి నాగమల్లేశ్వర రావు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా పి.ఓ హెచ్. గంగాధర్ రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్ కరీం మోహిద్దీన్ సెక్రటరీ మున్నింద్ర రెడ్డి, డైరెక్టర్ జిలాని మాలిక్ మరియు ఇతర రోటరీ క్లబ్ సభ్యులు ఎన్ఎస్ఎస్ విధ్యార్ధులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నకరికల్లులో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం

**- పాల్గొన్న వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలంలో బాబు షూరిటీ– మోసం గ్యారంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ నిర్వహించిన కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.

50 సంవత్సరాలు దాటిన బీసీలకు 4000 రూపాయలు పింఛన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక బీసీల ఊసే లేదన్నారు. రైతులకు ప్రతి ఏటా 20000 రూపాయలు ఇస్తానని చెప్పిన చంద్రబాబు ఇవ్వకపోగా పండించుకున్న పంటకు తగిన గిట్టుబాటు ధర కల్పించడంలో కూడా విఫలమయ్యారన్నారు. చరిత్రలో జగన్ అంటే నమ్మకం బాబు అంటే మోసం అని నిలిచిపోతుంది అన్నారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నకరికల్లు మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి చంద్రబాబు నాయుడు వలన జరిగిన నష్టాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**– జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**



కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తూ ,ప్రజల మద్దతుతో ముందుకు సాగుతోందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది కాబట్టే ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మారధం పడుతున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నారని, ఇది గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఎంతో మేలు చేకూర్చనుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని చూరగొందని, అనేక సర్వేల్లో ప్రజల ఉంచి ప్రభుత్వం పట్ల పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం కావడమే ఇందుకు నిదర్శనమని బాలాజి పేర్కొన్నారు.

# పట్టణ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నాగరాజు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బండారు నాగరాజు నియమితులయ్యారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణను ఎస్సీ సెల్ నాయకులతోపాటు నాగరాజు కూడా ఘనంగా సత్కరించారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి ఎస్సీ సామాజిక వర్గం తరఫున తన వంతు కృషి చేస్తానని నాగరాజు తెలిపారు.

# నగరంలో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ లేకుండా చూడాలి

**– నగర కమిషనర్ సూచన**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభం అవుతున్నందున ప్రధాన రహదారులను ట్రాఫిక్ రద్దీకి తగిన విధంగా సిద్ధం చేసుకోవాలని, ట్రాఫిక్, రైల్వే, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఇబ్బంది లు లేకుండా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంభర్‌లో జీఎంసి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సంయుక్త సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధానంగా ప్రత్యామ్నాయ రోడ్లలో ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు పూర్తి చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను, రోడ్లకు మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ట్రాఫిక్ సిఐలు అశోక్, వీరాస్వామి, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, ఏసిపిలు రెహ్మాన్, వెంకటేశ్వర రావు, డిఈఈలు నాగభూషణం, కళ్యాణరావు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సేద్యానికి సాంకేతికత తోడైతే రాష్ట్ర వ్యవసాయరంగం ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తుంది : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రాష్ట్ర వ్యవసాయరంగానికి ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త జవసత్వాలు అందించారని, గత పాలకుల్లా మోసపు వాగ్ధానాలతో రైతుల్ని వంచించకుండా కష్టకాలంలో వారికి అండగా నిలిచారు...నిలుస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించారని, . ధరపతనమై దిగాలుపడిన మామిడి రైతులకు ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారని. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కేంద్రం : రాష్ట్రం చెరిసగం భారం భరించేలా టన్ను తోతాపురి రూ. 11490కి కొనుగోలుచేసేలా కేంద్రాన్ని ఒప్పించారని గుర్తు చేశారు. పంటల వివరాలపై శాటిలైట్ సర్వే.. ఏఐ పరిజ్ఞానం వినియోగించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనతో రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా వృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర వ్యవసాయరంగంలో సాంకేతికతను జొప్పించడం ద్వారా తక్కువ శ్రమ..ఖర్చుతో అధిక లాభాలు సాధించేలా రైతులకు మేలుజరిగేలా ముఖ్యమంత్రి కొత్త ఆలోచనలు చేయడం నిజంగా రాష్ట్ర రైతాంగం సంతోషించాల్సిన అంశమన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు అన్నదాతా సుఖీభవ ద్వారా లబ్ది కలగాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని రాష్ట్ర రైతాంగం హర్షిస్తుందని,. పథకానికి అర్హులుగా ఇప్పటికే 47లక్షల పైచిలుకు రైతాంగాన్ని గుర్తించినట్టు అధికారులు చెప్పగా.. ఈ కేవైసీ.. ఈ – పంట ద్వారా అర్హులైన రైతుల్ని గుర్తించి, పథకం ప్రయోజనాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు రైతులకు మేలు చేస్తాయని పేర్కొన్నారు. . విత్తనాలు...ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో పాటు.. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన దిశగా, భూసర్వేలోని సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన కార్యాచరణ అమలుచేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో రైతులు ఎదుర్కొంటున్న సర్వే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి హర్షం వ్యక్తం చేశారు.

# అక్కడ జగన్ మోసాలు - ఇక్కడ రజినీ వేషాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ – మోసం గారంటీ అనే పేరు మీద పేటలో ఒక సభను ఏర్పాటు చేసి, ప్రజల తిరస్కరణకు గురైన నాయకులందరినీ పోగేసి బాబు పాలన మీద, పుల్లారావు గారి అభివృధి కార్యక్రమాల మీద అసత్య ప్రచారాలు చేసుకుంటూ ప్రజలను మరో మారు మోసం చేద్దాం అంటే, వైసీపీ నేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలిపారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడాది కాలంలో బాబు షూరిటీ సరిగా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలకు సమాధానంగా ఇటీవల పత్రికా ముఖంగా టీడీపీ నేతలు మిమ్మల్ని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగిందని, పస లేని ఆరోపణలు చేసిన మీకు, సదరు సవాల్ ను స్వీకరించే దమ్ము లేదు అని పార్టీ నేతలు తెలిపారు. ఇప్పటికైనా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని, ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటారని నేతలు తెలిపారు. ఇప్పటికైనా ఇటీవల మీరు చేసిన అసత్య ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ప్రజలకు తెలియజేయాలని, లేదా మీరే ఒక వేదిక, తేదీ, సమయం నిర్ణయిస్తే, ఈ ఏడాది పాటు కూటమి ప్రభుత్వం అమలుపరచిన హామీలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకటించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని చేస్తున్న జగన్ మోసాలు – పేటలో వేస్తున్న రజినీ వేషాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు తెలియజేశారు. ఒక్కొక్క హామీ అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతరం పాటు పడే మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అలాంటి వ్యక్తులపై నిందారోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మిన చందాన ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు. బాబు షూరిటీ –మోసం గారంటీ పేరుతో గ్రామాల్లో మీరు అసత్య ప్రచారాలు చేస్తే, జగన్ మోసాలు–రజినీ వేషాలు పేరిట మేము కూడా కార్యక్రమం చేపట్టి మిమ్మల్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నేతలు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ కష్టం రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు

**– ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏ కష్టం రాకుండా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం, 24వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడారు. 24వ వార్డు లో ఆరు లక్షల 50వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ను ఆయన ప్రారంభించారు. ప్రజలకు పథకాలు అందుతున్నాయా.. లేదా.. అనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు కన్నా స్వయంగా వివరించారు. ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని మై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదు చేసి, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో మరింత నిధులు తీసుకువచ్చి సత్తెనపల్లి అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తామని శాసన సభ్యులు కన్నా చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, యువతకు ఉద్యోగాలు, తదితర హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ..**

పట్టణంలోని రఘురామ్ నగర్ లోని ప్రజా వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 87 మంది లబ్ధిదారులకు 79 లక్షల 59 వేల 226 లను కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించిందన్నారు. ఆయా కార్యక్రమాలలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ..!

- విధివిధానాలు ఖరారు
- జీవో నెంబర్ 23 ప్రకారం మార్గదర్శకాలు
- గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్రల్ ఇవ్వాలని నిర్ణయం
- అభ్యంతరాలు గ్రామ సచివాలయాల్లో పరిశీలన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా ఇంటి స్థలాలు పేదలకు పంచేందుకు సిద్ధమయింది. ఇందుకోసం విధివిధానాలను నిర్ణయించింది. జీవో నెంబరు 23 ప్రకారం ఉచిత ఇంటి స్థలాలు పొందాలంటే అర్హతలు కొన్ని ఉండాలని, అర్హత కలిగిన వారికి మాత్రమే గ్రామీణ ప్రాంతంలో గరిష్టంగా మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించాల్సి ఉంది. అయితే తాజాగా మార్గదర్శకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ అర్హతలున్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కేటాయించే స్థలంలో ఇంటి నిర్మాణానికి కూడా అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. అర్హతలివే...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఉచితంగా ఇంటి స్థలాలు రాష్ట్రంలో అర్హులైన పేదలకు కేటాయించనున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో గరిష్టంగా 3 సెంట్ల భూమి, పట్టణ ప్రాంతాల్లో గరిష్టంగా 2 సెంట్ల భూమి కేటాయించనున్నారు. లబ్ధిదారుడు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండటమే కాకుండా లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందినవారై ఉండాలి. కుటుంబంలో ఎవరికి అయినా ఇంటి స్థలం ఉండకూడదు. ప్రభుత్వ ఉద్యోగులు/పెన్షనర్లు అర్హులు కారు. . ఇప్పటికే భూమి ఉన్నవారికి కేటాయింపు జరగదు. ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి . ఇంటి స్థలం ఇప్పటికే ప్రభుత్వ పథకాల ద్వారా పొందినవారు మళ్లీ అర్హులు కారని మార్గదర్శకాల్లో పేర్కొంది.రెండు సంవత్సరాల్లోనే...అలాగే మైనర్లకు ఉచిత స్థలం ఇవ్వరు. మున్సిపాలిటీల్లో ప్రభుత్వ భూముల లభ్యత ఉన్నచో మాత్రమే స్థలాన్ని కేటాయిస్తారు. స్థలం లేని చోట ఏపీటీఐడీసీఓ మరియు ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా నిర్మాణాలు చేయనున్నారు. స్థలానికి లీగల్ ఇబ్బందులు ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కుటుంబానికి ఒకరికి మాత్రమే ఇంటి స్థలం లభిస్తుంది. గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. స్థలం కేటాయించిన తర్వాత రెండు సంవత్సరాల్లో ఇంటిని నిర్మించుకోవాలి.ఇంటి స్థలాన్ని వేరేవారికి అమ్మడం, ఇవ్వడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

స్థలాల లేఅవుట్ సర్వే, అప్రమత్తంగా చేయాలని, ప్రతి లబ్ధిదారునికి స్థలం కేటాయింపు పట్టా ఇవ్వాలని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొంది.అభ్యంతరాలను.గ్రామ సచివాలయం ద్వారా పరిశీలన నిర్వహించాలని, ఎంపికైన లబ్ధిదారుల జాబితా గ్రామంలో ప్రదర్శించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. . అభ్యంతరాలుంటే గ్రామ సభలో పరిష్కరించాలని కూడా ప్రభుత్వం పేర్కొంది. ఖాళీ భూములు సేకరించడానికి ప్రైవేట్ భూములు కొనుగోలు చేయవచ్చని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. కుటుంబ ఆదాయం రూరల్ ఏరియాలో 10,000 పట్టణ ప్రాంతాల్లో 12,000 లోపల ఉండాలి. అర్హత కలిగిన మహిళల పేర మీద స్థలం కేటాయించాలి. స్థలంలో స్వయంగా నివసించాల్సిన నిబంధన కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఓపెన్ ప్లాట్లు, అందుబాటులో ఉన్న స్థలాలు మాత్రమే ఇచ్చేందుకు వీలుంది.. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ప్రజాభాగస్వామ్యంతోనే పేదరిక నిర్మూలన

- పి4 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పిలుపు
- ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు రావాలి
- మేడికొండూరు గ్రామంలో పి4 గ్రామసభ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యంతోనే పేదరికం నిర్మూలన సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. బుధవారం మేడికొండూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం కళ్యాణ మండపంలో జరిగిన ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమం గ్రామ సభ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలలో పేదరిక నిర్మూలన ముఖ్యమైన అంశమని, సమాజంలోని అట్టడుగు వర్గాల వారిని ఉన్నత స్థాయిలో ఉన్న వారు దత్తత తీసుకొని సహాయం అందించటం ద్వారా అసమానతలు తొలగి పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ఉగాది రోజున ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది మార్గదర్శులుగా, అట్టడుగున ఉన్న 20 శాతం బంగారు కుటుంబాలను దత్తత తీసుకోని వారి ఆర్ధికాభివృద్ధికి అవసరమైన సహాయం అందించటమే పీ4 కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సర్వే నిర్వహించి సహయం అవసరమైన బంగారు కుటుంబాలు గుర్తించటం జరిగిందని, మేడికొండూరు గ్రామంలోనే 500 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. బంగారు కుటుంబాల వివరాల జాబితాను గ్రామ సభలో ప్రదర్శించటం జరిగిందని, జాబితాలో అవసరమైతే అర్హుత ఉన్న వారిని చేర్పించటానికి, అనర్హులను తొలగించటంపై స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పూర్తి స్థాయిలో చర్చించి అభిప్రాయాలు తెలియచేస్తే జాబితాను అమోదించటం జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శులు వారికి ఆర్ధికంగా సహాయం అందించటమే కాకుండా మెంటర్ గాను, ఇతర నైపుణ్యాలపై శిక్షణకు సంబంధించి సలహాలు, సూచనలు వారికి ఉన్న



అవకాశం మేరకు అందించవచ్చున్నారు. అదే విధంగా బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు మార్గదర్శులు సహాయం అందించవచ్చున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీ4 కార్యక్రమాన్ని తొలుత తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలోనే మార్గదర్శులు, బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే ప్రక్రియను ప్రారంభించారన్నారు. అగష్టు 15 వ తేది నాటికి గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటానికి సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మార్గదర్శులు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలన్నారు.

గ్రామ సభ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ బంగారు కుటుంబాల ఇంటి వద్ద సచివాలయ ఉద్యోగులు చేస్తున్న నీడ్ అసెస్మెంట్ సర్వేను పరిశీలించారు. నీడ్ అసెస్మెంట్ సర్వేతో పాటు బంగారు కుటుంబాల అర్హతల ప్రకారం అమలు కావాల్సిన ఇతర సంక్షేమ పథకాల వివరాలను సచివాలయ ఉద్యోగులు సేకరించాలన్నారు. అనంతరం మేడుకొండురు నుంచి నుదురుపాడు వెళ్ళే జిల్లా ప్రజా పరిషత్ రహదారిని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పరిశీలించారు. రహదారి నిర్మాణంపై అభ్యంతరం తెలుపుతున్న రైతుతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

సమావేశంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , సీపీఓ శేషశ్రీ, జిల్లావ్యవసాయశాఖ అధికారి కే నాగేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, ఎంపీడీవో ప్రభాకర రావు, తహశీల్దారు హరిబాబు, సర్పంచి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మూడు వంతెనల వద్ద మురుగుకు చెక్

**గుంటూరు, మేజర్ న్యూస్:** "రూ.2 కోట్లతో చేపట్టిన మూడు వంతెనల నుంచి మణిపురం బ్రిడ్జి అనుసంధానంగా పీకలవాగులో కలిసే డ్రెయిన్ నిర్మాణానికి సహకరించిన నెహ్రూనగర్ వాసులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాలుగు దశాబ్దాలుగా చినుకుపడితే మూడు వంతెనలతోపాటు నెహ్రూనగర్, మోతీలాల్ నగర్ ప్రాంతాలు నీట మునిగిపోయేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నాం" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. డ్రెయిన్ నిర్మాణానికి సంబంధించి నెహ్రూనగర్ లో అడ్డుగా ఉన్న గృహ యజమానులను గురువారం కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ వెళ్లి కలిశారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో ముంపు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వారికి వివరించారు. ఇళ్లు కోల్పోతున్న వారికి డ్రెయిన్ ఆవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ పునరావాసం కల్పించి ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇళ్లు కోల్పోతున్న వారు ఎమ్మెల్యే నసీర్ చెప్పిన మాటకు అంగీకరించారు. డ్రెయిన్ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వంతెనల వద్ద నీరు నిల్వ లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. నగర మేయర్ కోవెలమూడి నానితో కలిసి రైల్వే, మునిసిపల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ డ్రెయిన్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు.

# బహుళ అంతస్తు భవనాలకు డ్రైనేజీని ఏర్పాటు చేసుకోవాలి

## గుంటూరు నగర కమిషనర్ ఆదేశం



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ గోరంట్ల, గాయత్రీ నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, డ్రైనేజి కనెక్షన్ లేని వాటికి మార్టిగేజ్ మంజూరు నిలిపివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. భవనం నుండి మేజర్ డ్రైన్ వరకు డ్రైనేజి కనెక్షన్ వారే ఇచ్చుకోవాలని, లేని వాటికి మార్టిగేజ్ మంజూరు చేయడం నిలిపి వేస్తామని తెలిపారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం చౌడవరంలోని సిఆర్ కాలనీలో పర్యటించి, కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అంచనాలు సిద్దం చేయాలని, ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ఎస్ఎస్ ఐజాక్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో సమయానికి ఆహారం అందించాలి



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో అహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాం టీన్‌ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని 7 అన్న క్యాంటీన్లలో ప్రభుత్వ నిర్దేశిత సమయానికి అనుగుణంగా ఆహారం అందించాలని, వారి సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ ఉండేలా చూడాలని అక్షయ పాత్ర సిబ్బందికి తెలిపారు. క్యాంటీన్లలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శు భ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని, క్యూఆర్ కోడ్ పై క్యాంటీన్ కి వచ్చే వారికి తెలియచేయాలన్నారు.